



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

గురువారం | 4 సెప్టెంబర్ 2025

పేజీలు 8




# రాజు ఆధ్వర్యంలో బలిజలకు పెద్దపీట

-ముఖ్యమంత్రి పర్యటనలో వారికే ప్రాధాన్యం

-అన్ని వర్గాలను కలుపుకొపోవడమే రాజు లక్ష్యం

-రాజంపేటలో టిడిపి విజయమే ధ్యేయం,,-విమర్శల కంటే పనితీరుకె మొదటి ప్రాధాన్యత

-ముఖ్యమంత్రి ప్రజా వేదికలో స్పష్టమైన ప్రాధాన్యత,,,

-అందరివాడు గా మారుతున్న రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

ఆయన వస్తే మాకు న్యాయం జరగదు, మా కులానికి ప్రాధాన్యత ఇవ్వరు, మమ్మల్ని దూరం పెడతారు, ఆయన కులం వారికే, ఆయన సామాజిక వర్గానికి, ఆయన మనుషులకే పెద్ద పీట వేస్తారు, మిగిలింది సామాజిక వర్గాలను అవమానిస్తారు అంటూ మంగళవారం మాటలు మాట్లాడిన చాలామంది అసంతృప్తి నాయకులకు మొన్న జరిగిన రాజంపేట ముఖ్యమంత్రి పర్యటనలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు చంప చెల్లుమనేలా సమాధానం ఇచ్చారు. అది ఎలా అంటే ఆయన వస్తే బలిజ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఉండదు అని మాట్లాడిన వారు ఔరా ఆయన గురించి పొరపాటు పడ్డామే అనే విధంగా సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రజావేదికపై బలిజ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు ప్రాధాన్యత కల్పించి తనకు పార్టీయే ముఖ్యమని పార్టీ కోసమే పని చేస్తానని, పార్టీకి పనిచేసేవారు ఎవరైనా ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని నిరూపించారు.

2లో







# ప్రొహిబిషన్,, ఓన్లీ కలెక్షన్,, నో యాక్షన్

2లో

-గ్రామాలలో కిరాణా కొట్టులా బెల్ట్ షాపులు,,, -బహిరంగంగానే విక్రయాలు,,

-మామూళ్ల మత్తులోనే అధికారులు,,, -విధులను గాలికి వదిలేస్తున్న ఎక్సైజ్ అధికారులు,,,

# నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్..

-దోచుకున్నది చాలు ఒంటిమిట్ట అభివృద్ధికి సహకరించండి,,

-అభివృద్ధికి అడ్డాగా ఒంటిమిట్టను మారుద్దాం

-రాజకీయాల కంటే అభివృద్ధి ముఖ్యం,,,

-నాయకులు అధికారులు కలిసి మండల అభివృద్ధికి కృషి చేయాలి,,,

-రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు,,

ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:నో పాలిటిక్స్ ఓన్లీ డెవలప్మెంట్ అంటూ ఒంటిమిట్ట మండలం రాజకీయ నాయకులకు, అధికారులకు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. బుధవారం ఒంటిమిట్ట మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర భద్రాద్రికి అరుదైన గౌరవం ఉందని, ఈ ఏకశిలా నగరానికి ఉన్న గొప్ప ఆధ్యాత్మిక

మిగతా 2లో



# రాజు ఆధ్వర్యంలో బలిజలకు పెద్దపీట

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ఆయన అనుకుంటే మొన్న ముఖ్యమంత్రి సమావేశం జరిగిన ప్రాంతంలో ఆయన సామాజిక వర్గానికి చెందిన చాలామంది క్షత్రియ టిడిపి నాయకులు ఉన్నారు, అలాగే తనకు అత్యంత ఆప్తులైన ఇతర నాయకులు ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి ప్రజావేదికపై బలిజ సామాజిక వర్గానికి చెందిన గీతాంజలి విద్యాసంస్థల అధినేత సంబావు వెంకటరమణ,తాళ్ళపాక ప్రాంతానికి చెందిన ఉద్దానం సుబ్రమణ్యం లు ప్రజా వేదికపై ముఖ్యమంత్రితో పాటు సభా వేదికపై ఆసీనులు అవ్వడం, వారి ఇరువురు బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం చూస్తుంటే క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన జగన్మోహన్ రాజు జగన్మోహన్ రాయల్ గా మారారా అనే అనుమానం కలగక మానదు. బలిజ సామాజిక వర్గం చెందిన వ్యక్తులకు ఆయన ఇచ్చిన ప్రాధాన్యత చూసి చాలామంది అదే సామాజిక వర్గం కు చెందిన వారు రాజును మనం తప్పుగా అర్థం చేసుకున్నామే అని మాట్లాడుకోవడం చూస్తుంటే పార్టీ ఫస్ట్, క్యాస్ట్ నెక్స్ట్ , క్యాడర్ ఫస్ట్, లీడర్ నెక్స్ట్ అంటూ రాజంపేట నియోజకవర్గంలో కుల మతాలకు అతీతంగా రాజు గారి రాజకీయ మొదలైందని స్పష్టంగా అర్థం అవుతుంది.

### వారికే ఎందుకు ప్రాధాన్యత

ప్రజా వేదికలో ముఖ్యమంత్రితో పాటు పాల్గొనే అవకాశం ఇద్దరు బలిజ సామాజిక వర్గం చెందిన నేతలకు రావడం పట్ల వారికే ఎందుకు అవకాశం కలిగిందని వారికి సరైన సమాధానం ఆలోచిస్తే వస్తుంది. సంబావు వెంకటరమణ అనే వ్యక్తి గీతాంజలి విద్యాసంస్థల నడుపుతూ, తెలుగుదేశంలో క్రియాశీలకంగా,బలిజ సామాజిక వర్గంలో మంచి నాయకునిగా, వర్గాలు వేరైనా పార్టీ కోసం పనిచేసే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. లీడర్ కంటే పార్టీ నే ఫస్ట్ అనే నినాదంతో ముందుకు వెళ్తుండడం, అలాగే తాళ్లపాక కు చెందిన ఉద్దానం కుటుంబ సభ్యుడు సుబ్రహ్మణ్యం కుటుంబం కూడా చాలా ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతుండడం, దీనికి తోడు పార్టీకి విధేయులుగా ఉండడం తో వారికి ముఖ్యమంత్రితో పాల్గొనే అవకాశం రాజంపేట టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు కల్పించారు. తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు అవకాశం కల్పించే అవకాశం ఉన్న తాను ఇన్చార్జిగా ఉన్న నియోజకవర్గంలో ప్రతి కులం ప్రతి మతం కు ప్రాధాన్యం కల్పించడమే లక్ష్యమని ఇన్చార్జిగా రాజంపేటలో అడుగుపెట్టిన మొదటి రోజే చెప్పిన ఆయన నేడు అదే మాట ప్రకారం అన్ని వర్గాలను కులాలను కలుపుకుపోయే విధంగా ముందుకు వెళుతున్నారు. మరి ఏకంగా ముఖ్యమంత్రి సభలోనే బలిజల కు అధిక ప్రాధాన్యత ఇచ్చిన జగన్మోహన్ రాజు ను కొందరు చమత్కారంగా జగన్మోహన్ రాయల్ అంటూ పిలుస్తుండడం చూస్తుంటే ఆయన బలిజలకు ఇస్తున్న ప్రాధాన్యత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.

### గిల్లే వారికి గిలిగింతలు

రాజంపేట ఇంచార్జ్ జగన్మోహన్ రాజును ఇబ్బందులు పాలు చేసేందుకు కొందరు కులాలను మతాలను అడ్డం పెట్టుకొని చేసే ప్రయత్నాలు ముఖ్యమంత్రి పర్యటనలో




ఇన్చార్జి ఇచ్చిన జలక్ తో గిల్లేవారికి గిలిగింతలు పెడుతున్నారని పలువురు చమత్కరిస్తున్నారు. తమకు ప్రాధాన్యత లేదు, అక్కడ ప్రాధాన్యత లేదు, ఇక్కడ ప్రాధాన్యత లేదు అంటూ పిల్లి మొగ్గలు వేసే చాలామందికి పార్టీకి పనిచేసేవారు, పార్టీకి విధేయులుగా ఉన్నవారు ఎవరైనా తన మొదటి ప్రాధాన్యత వారికే ఉంటుందని,వారు క్షత్రియుల, బలిజల, కమ్మ, దళితుల, బీసీల అనే తేడా తన దగ్గర ఉండదని, అందుకే పార్టీకి కష్టపడే ప్రతి కార్యకర్త నాయకుడు నాకంటే ముందు వరుసలో ఉంటారని జగన్ మోహన్ రాజు నిరూపించారు. ప్రజా వేదిక సభలో సీఎం పక్కన ఇటువైపు బలిజ సామాజిక వర్గం, అటువైపు బలిజ సామాజిక వర్గాన్ని కూర్చోబెట్టి చివరన మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి రాజంపేట ఇన్చార్జ్ జగన్మోహన్రాజు కూర్చోవడంతోనే తాను అందరిలాంటి నాయకుడిని కాదని స్పష్టంగా నిరూపించారు. మరి ముఖ్యమంత్రి సమక్షంలోనే బలిజలకు ఏటువంటి ప్రాధాన్యత ప్రాధాన్యత ఇస్తున్న జగన్మోహన్ రాజు ను చాలామంది అభినందిస్తున్నారు. మరి ఎంత చేసినా గ్యాస్ ట్రబుల్ ఉండేవారికి సులువుగా జీర్ణం కానట్లే సంతృప్తి ఉన్నవారు కూడా మంచిని ,మంచి నాయకుడిని, వారి పనితీరుని ఎప్పటికీ జీర్ణించుకోలేరు. మొత్తానికి జగన్ మోహన్ రాజు త్వరలోనే జగన్మోహన్ రాయల్‌గా మారిపోయిన ఆశ్చర్యం కలక మానదేమో

# నో పాలిటిక్స్.. ఓన్లీ డెవలప్మెంట్..

**(మొదటి పేజీ తరువాయి)**గౌరవాన్ని మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆయన తెలియజేశారు.శ్రీరామ ఎత్తిపోతల పథకాన్ని త్వరిత గతిన పూర్తి చేస్తామని,ఒంటిమిట్ట చెరువుకు జలకళ తీసుకువస్తామని, రామయ్య సన్నిధిని దేశం గుర్తించేలా చేస్తామని,గ్రామ గ్రామాన సమస్యలు అలాగే ఉన్నాయనీ, గత ప్రభుత్వం నాయకుల దోపిడి తప్ప తప్ప మండల అభివృద్ధి చేయలేదని,అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందనీ, ఒంటిమిట్ట మండల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమీకరిస్తామని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతాం అని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం రాజకీయాలను పక్కనపెట్టి తెలుగుదేశం పార్టీని ఉప ఎన్నికల్లో ఆదరించిన ఒంటిమిట్ట ప్రజలకు అభివృద్ధి చేసి చూపించి రాబోయే ఎన్నికల్లో సగరవంగా ఓటు అడుగుతామని, అలాగే అధికారులు కూడా నాయకులను కలుపుకొని పోయి గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా రాజకీయ కారణాలతో అభివృద్ధిని అడ్డుకుంటే మాత్రం ఎంతటి వారైనా అది ఏ అధికారి అయినా, ఏ నాయకుడైనా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన తెలియజేశారు. గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడతామని, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై దృష్టి సారించి,అతి త్వరలోనే ఆక్రమణలు కూడా తొలగిస్తామన్నారూ. ప్రభుత్వ ఆస్తులకు, ప్రజల ఆస్తులకు రక్షణ కల్పిస్తామని, రాజకీయాలకతీతంగా అభివృద్ధికి అందరూ కలిసి రావాలనీ, పవిత్ర క్షేత్రంలో అభివృద్ధితో ముందుకు వెళ్దాం అని, నాయకులు కూడా అధికారులతో కలిసి అభివృద్ధిపై చర్యలు చేపట్టాలనీ,ప్రభుత్వం ఒంటిమిట్ట అభివృద్ధిపై చిత్తశుద్ధితో ఉందనీ,ప్రజలు కూడా జడ్పిటిసి ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేశారనీ,ప్రజల ఓటు వృధా కాకుండా వారికి అన్ని విధాల అభివృద్ధి పలాలు అందిస్తాం అని,గ్రామాలలో రహదారి, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలనీ,అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలో సమస్యలు లేకుండా కృషి చేయాలనీఒంటిమిట్ట సర్వసభ్య సమావేశంలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అధికారులకు నాయకులకు సూచించారు.

# ప్రొహిబిషన్,, ఓన్లీ కలెక్షన్,, నో యాక్షన్

**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్** మద్యం షాపులలో మద్యం విక్రయించాలని, బెల్ట్ షాపులు అరికట్టాలని ప్రభుత్వం చెబుతున్న ఆ శాఖకు సంబంధించి ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఓన్లీ కలెక్షన్ శాఖగా మారిపోయి యాక్షన్ తీసుకునేందుకు కూడా ముందడుగు వేయలేని పరిస్థితిలో ఉంది. రైల్వే కోడూరు నియోజకవర్గంలో అయితే బెల్ట్ షాపులపై ఎవరైనా ప్రశ్నిస్తే పాపం వారికి ఆదాయం ఎలా వస్తుంది, అంటూ కొందరు అధికారులే మాట్లాడడం చూస్తుంటే మరి ఆ శాఖ అధికారులు ఏం విధులు నిర్వహిస్తారో, ఎందుకు జీతాలు తీసుకుంటున్నారో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే నెలవారి మామూళ్లలో మంచి పట్టే సాధించిన ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రతి ఊరిలో కిరాణా షాప్ తో పాటు బెల్ట్ షాపులు కూడా పోటీగా కొనసాగుతున్న ఇక్కడ తాగండి అక్కడ తినండి అంటూ పక్కనే మంచి తప్పుకు కావలసిన అంగళ్లు కూడా పెట్టిస్తున్నారు. మరి బెల్టు షాపులు పెడితే బెల్ట్ తీస్తామన్న అధికారులు ఊరూరా బెల్ట్ షాపులు కొనసాగుతుంటే మరి బెల్టు తీయకుండా ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. మద్యం షాపుల యజమానులతో సిండికేట్ అయి ప్రజల ప్రాణాలతో మాత్రం చెలగాటమాడుతున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదుదారున్ని పేరు ఫోన్ నెంబరు కూడా సదరు మద్యం సిండికేట్ దారులకు అందజేస్తూ ఉన్నారంటే మరి అధికారులకు మద్యం వ్యాపారులకు మధ్య ఉన్న అనుబంధం ఎలాంటిదో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. రోడ్డుపైన మల్లెపూలు అమ్మినట్టు బహిరంగంగానే రైల్వేకోడూరు నియోజకవర్గంలో బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. మరి సదరు అధికారులు ఎక్కడ దాడులు చేస్తున్నారో, ఎక్కడ బెల్ట్ షాపులను అరికడుతున్నారో తెలియదు కానీ బెల్ట్





షాపులో ఉండకూడదన్న ప్రభుత్వ ఆదేశాలను మాత్రం బెల్ట్ బిగించుకొని మరి బెల్ట షాపులను కొనసాగిస్తూ, పైకి మాత్రం అబ్బే తమకు ఎక్కడ బెల్ట్ షాపులు కనపడడం లేదే అంటూ అధికారులు కమలహాసన్ కి మించి యాక్టింగ్ చేస్తున్నారు. అయితే మద్యం సిండికేట్లతో అధికారులతో పాటు నాయకులు కూడా కుమ్మక్కై అందరూ కలిసి గ్రామాలలో టీ దుకాణాల కంటే ముందే తెరిపిస్తూ మారుమూల ప్రాంతాలలో కూడా మద్యంతో ముఖం కడుక్కునేలా తమ మద్యం వ్యాపారాలను కొనసాగించేందుకు అండగా ఉన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వ విధి విధానాలను అనుసరించి అధికారులు గ్రామాలలో బెల్ట్ షాపులు లేకుండా చేయాలని, ఒకవేళ మద్యం వ్యాపారులపై అంత ప్రేమ ఉంటే ఆర్థిక సహాయం చేయాలి కానీ ప్రజల జీవితాలనే వారికి అర్పించేలా చేయకూడదని పలువురు తెలియజేస్తున్నారు. మరి చూడాలి ఎక్సైజ్ శాఖ పనితీరు రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎలా ఉండబోతుందో.



## రైతులకు యూరియా (ఎరువుల) కొరత లేకుండా చూస్తాం

**- వ్యవసాయ శాఖ అధికారి నవీన్ కుమార్ వెల్లడి**

**- అంకిశెట్టిపల్లిలో డిఏపి బస్తాలను పరిశీలించిన ఏవో,జంగాల వెంకటరమణ**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజనులో రైతులకు ఎరువుల (డిఏపి) కష్టాలను రానివ్వమని మదనపల్లి వ్యవసాయ శాఖ అధికారి నవీన్ కుమార్ వెల్లడించారు.బుధవారం ఉదయం మదనపల్లి పట్టణంలోని పలు ఎరువులు దుకాణాలను నవీన్ కుమార్ తనిఖీలు నిర్వహించారు.ఎరువులు,క్రిమిసంహారక మందులకు సంబంధించి ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు.అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా డిఏపి బ్లాక్ మార్కెట్టుకు తగలకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు స్టాకు,ధరల పట్టికను ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం అంకిశెట్టిపల్లిలో డిఏపి బస్తాలను పరిశీలన చేశారు.డిఏపి కష్టాలను తీర్చేలా 13.50 టన్నుల బస్తాలను అంకిశెట్టిపల్లిలో సిద్ధంగా ఉంచారు.ఈ సరుకును ఏవో నవీన్ కుమార్,తెలుగుదేశం పార్టీ గ్రామ పంచాయతీ ఇంచార్జ్ జంగాల వెంకటరమణ పరిశీలించారు.

## ఆర్టీసీకి రామచంద్ర అందించిన సేవలు అమూల్యమైనవి

**- కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి ప్రశంసలు**

**- ఘనంగా పదవీ విరమణ,సన్మాన కార్యక్రమం**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆర్టీసీ సంస్థలో 36 సంవత్సరాల పాటు కండక్టరుగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన రామచంద్ర సేవలు అమోఘమని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి కొనియాడారు. పదవి విరమణ పొందిన రామచంద్ర సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహిం చుకున్నారు.ఈ సన్మాన కార్యక్ర మానికి సింగం రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా కండక్టరుగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన రామచంద్రను సింగం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విధి నిర్వహణలో ఎక్కడ పొరపాటు చేయకుండా ప్రయాణికులకు రామచంద్ర తన సేవలను అందించారని తెలిపారు.విధుల పట్ల ఎంతో నిబద్ధత పనిచేశారన్నారు.తన శేషజీవితం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నకృష్ణ,రామచంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మొదటితరం బొప్పాయి వ్యాపారి కుసులూరు శంకరయ్య మృతి దిగ్భ్రాంతికరం

**-తాతంశెట్టి నాగేంద్ర, జనసేన రాష్ట్రకార్యదర్శి**



**చిట్వేలి, మేజర్ న్యూస్:** నియోజక వర్గంలో మొదటి తరం బొప్పాయి వ్యాపారస్తుల్లో ఒకరైన కుసులూరు శంకరయ్య, అనారోగ్య సమస్యతో బుధవారం, మృతి చెందారు..ఈయన చిట్వేలి మండలము నాగవరం గ్రామవాసి శంకరయ్య, బలిజ సామాజిక వర్గ నాయకుడుగా కూడా పేరొందారు. శంకరయ్య మృతదేహన్ని రాష్ట జనసేన పార్టీ కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర,సందర్శించి ఘన నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం తెలియ చేసారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కంబాల సురేష్, రాగిపాటి విజయ్, బీజేపీ మండల కార్యదర్శి పుల్లగంటి బాపూజీ, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసిన కూటమి ప్రభుత్వం

**- మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో సౌకర్యాలు శూన్యం**

**- సీరియస్ కేసులను బెంగళూరు,తిరుపతికి రెఫర్**

**- వైసిపీ యువ నాయకుడు గువ్వల నాగరాజ రెడ్డి ఆరోపణలు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పేద విద్యార్థులకు వైద్య విద్యను కూటమి ప్రభుత్వం దూరం చేసిందని,మదనపల్లె సర్వజన ఆసుపత్రిలో సౌకర్యాలు శూన్యంగా మారాయని,సీరియస్ కేసులు వస్తే తిరుపతి,బెంగళూరుకు రెఫర్లు చేస్తున్నారని అన్నమయ్య జిల్లా వైసీపి కార్యాచరణ కార్యదర్శి, యువనాయకులు గువ్వల నాగరాజ రెడ్డి ఆరోపించారు.స్థానిక వైసీపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మదనపల్లెను మెడికల్ హబ్ చేసి పేదలకు వైద్య సౌకర్యాలను పెంపొందించేకు గత వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తే,14 నెలలు కావస్తున్న కూటమి ప్రభుత్వం వైద్య సౌకర్యాలు నిర్వీర్యం చేసి ప్రభుత్వ ఆసుపత్రి,వైద్య కళాశాలను ప్రయివేటు పరం చేయడానికి కుట్రలు చేస్తోందన్నారు.ప్రభుత్వ వైద్యం పేదలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మదనపల్లెను మెడికల్ హబ్ చేయడానికి ఎంపి మిథున్ రెడ్డి ఎంతో చొరవ తీసుకుని జిల్లా అసుపత్రిలో సౌకర్యాలు,మెడికల్ కాలేజ్ తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం మదనపల్లె జిల్లా ఆసుపత్రిని ప్రయివేటీకరణ చేసి,వైద్య సేవలు అందకుండా చేస్తోందని విమర్శించారు.ఆస్పత్రికి వస్తున్న రోగులను రెఫర్ చేస్తుండడంతో పేదలపై భారం పడుతోందన్నారు.మదనపల్లి ఆసుపత్రిలో స్పెషాలిటీ డాక్టర్లు లేకపోవడం శోచనీయమన్నారు.మెడికల్ కాలేజ్ ను ప్రయివేటు రంగానికి అప్పగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం,నేతలు ప్రజావసరాలను గుర్తించి వెంటనే ప్రభుత్వ హాస్పిటల్లో సౌకార్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మెడికల్ కళాశాలను ప్రైవేట్ పరం కాకుండా చూడాలని కోరారు.మదనపల్లితోపాటు రాష్ట్రంలోని పలు వైద్య కళాశాలల నిర్మాణాలను కూటమి ప్రభుత్వం నిలిపివేయడంతో వందలాది విద్యార్థులు వైద్యవిద్యకు దూరమయ్యారన్నారు.ఆపివేసిన మెడికల్ కళాశాలలను పునఃప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామ స్థాయి వరకు అందుబాటులో ఉన్న యూరియాపై సమాచారాన్ని రైతులకు అందుబాటులో ఉంచాలి

**– యూరియా అందుబాటుపై దుష్ప్రచారాన్ని అరికట్టాలి – జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలో గ్రామస్థాయి వరకు అందుబాటులో ఉన్న యూరి యా పై సమాచారాన్ని రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికా రులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అమరావతి లోని సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్పీలతో ఎరువుల అందుబాటుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌లు రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి హాజరయ్యారు. ఈసంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ కొన్ని ప్రాంతా లలో యూరియా కొరతను కృత్రిమంగా సృష్టించారని జిల్లాలలో కొరతలేదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దీనికి వెంటనే చర్యలుచేపట్టాలని కలెక్టర్లను ఎస్పీలను ఆదేశిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మార్కెటింగ్ శాఖ అధికారులను ఉద్దేశించి మాట్లా డుతూజిల్లాలో మండల గ్రామస్థాయిలలో రైతులకు అందుబాటులో ఉన్న యూరియాపై తగిన సమాచారాన్ని చేరవేసి యూరియాపై ఉన్న దుష్ప్రచారాన్ని అరికట్టాలని ఆదేశిం చారు. వ్యవసాయ మార్కెటింగ్‌శాఖల మం డల గ్రామస్థాయి సిబ్బందితో వీడియోకా న్ఫరెన్స్ లేదా పెల్లి కాన్ఫరెన్స్ నిర్వహించి తగిన ఆదేశాలు జారీచేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి మరియు మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారిని ఆదేశించారు

# ఆప్‌కి ఆవాజ్ ప్రత్యేక సంచిక విడుదల



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశంలో లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విశాల భారతదేశం ఏర్పాటు అయితే నేడు పాలించే పాలకులు చేసే తప్పుడు విధానాల వల్ల దేశంలో భాగమైన మైనారిటీ సమాజాన్ని మానసికంగా దెబ్బకొడితే దేశం ప్రశాంతంగా ఎలా ఉంటుందని ప్రజా సంఘాల నాయకులు కె. జీవానందం, మావులూరి విశ్వనాథ్ మండెం సుధీర్ కుమార్ ఓర్సు వీరభాస్కర్ లు వారి చేతుల మీదుగా ఆప్ కీ ఆవాజ్ ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచిక విడుదల చేశారు. బుధవారం సాయంత్రం ఎన్జీవో హెూం లో ఆప్‌కిఆవాజ్ రాష్ట్ర కమిటీ ముద్రించిన ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ.పీ వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కే జీవానందం మాట్లాడు తూ, చిన్న గాయమైతేనే దేహం తల్లడిల్లి పోతుంది. అలాంటిదిదేశంలో భాగమైన మైనారిటీ సమాజాన్ని మానసికంగా దెబ్బకొడితే దేశం ప్రశాంతంగా ఎలా ఉంటుందని ఆయన రాజకీయ పార్టీలను ప్రశ్నిం చారు.సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు ముస్లిం మైనారిటీల మనోభావాలను దెబ్బతీస్తూ వారి నమ్మకాలను కాలరాస్తూ పబ్బం గట్టుకోవాలని ప్రయత్నిస్తున్నా యని అయితే ఆప్ కి ఆవాజ్ రాజకీయ చైతన్యంగా మారి వారి భరతం పడుతుందని అన్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ మాట్లాడుతూ ఆప్‌కి ఆవాజ్ మౌనజాతుల మనోభావాలను దెబ్బతీయా లను కునే రాజకీయ నాయకులకు గుణపాఠం నేర్పాలంటే ఆప్‌కీ ఆవాజ్ లాంటి లౌకిక భావం ఉన్న సంఘాలు బలమైన రాజకీయ శక్తిగా ఎదిగి రాజ్యా ధికారం దక్కించుకోవాలని అందుకు కలిసి వచ్చే ప్రజాసం ఘాలను కులసంఘాలను బీ.సీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కలుపుకొని ముం దుకు సాగాలని అందుకు తమవంతు మద్దతు ఉంటుందని వారన్నారు.

# పేద ప్రజలకు పెద్దపీట వేసింది జగన్ ప్రభుత్వమే

- పెమ్మాడపల్లె గ్రామం గరుగుపల్లెలో పర్యటించిన శ్రీకాంత్ రెడ్డి
- గణపతి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పేదలు, బలహీన,బడుగు వర్గాలకు, పెద్దపీట వేసింది జగన్ ప్రభుత్వమేనని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.బుధవారం రాయచోటి మండలం పెమ్మాడపల్లె గ్రామంలోని గరుగుపల్లె లో శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ప్రజలు వై,ఎస్ఆర్ సిపి కార్యకర్తలతో ఆయన మమేకమయ్యారు. అందరినీ పేరు, పేరునా ఆప్యాయంగా ఆత్మీయ అనురాగాలతో పలకరించారు. ఈ సందర్భంగా గరుగుపల్లె వాసులు శ్రీకాంత్ రెడ్డితో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో అర్హత ఉంటే సంక్షేమ పథకాలు అందేవని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చెప్పిన మేరకు సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదన్నారు. వర్షాభావ పరిస్థితులతో కరవు పరిస్థితులు నెలకొన్నాయని, ఎటువంటి పంటల నష్టపరిహారం,ఇన్ ఫుట్ సబ్సిడీ లు అందడం లేదని వారు ఆవేదనగా చెప్పారు.ఈ ప్రభుత్వంలో తొలిఏడాది రైతు భరోసాడబ్బులుకూడాఅందివ్వలేదనిరైతులు వాపోయారు.

**వైఎస్సార్‌సీపీ హయాంలో మా ఊరికి జరిగిన అభివృద్ధిని మేము మరచి పోలేం గరుగుపల్లె ప్రజలు** : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో తమ ప్రాంతానికి



విశేష అభివృద్ధి జరిగింది అంటూ గరుగుపల్లె గ్రామస్తులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట కృతజ్ఞతలు తెలిపారు.మీ నాయకత్వంలో మా ఊరికి జరిగిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది. ఆ మేలు మాకు మర్చిపోలేనిదని వారు అన్నారు.వైఎస్సార్‌సీపీ హయాంలో గరుగుపల్లెకు 380 పక్కా గృహాలు మంజూరు, గ్రామ రహదారుల అభివృద్ధి, విలేజ్ క్లినిక్ నిర్మాణం,ఆలయం నిర్మాణం, ప్రాథమికోన్నత పాఠశాలని పదవ తరగతి వరకు ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయడం, చెరువుకు ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం, వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకు అందించడంలాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన విషయాలను గ్రామస్తులు గుర్తు చేశారు.

**శ్రీకాంత్ రెడ్డికి ఘన స్వాగతం :** గరుగుపల్లె కు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి ఎంపిపి పల్లపు రాజమ్మ, వైఎస్ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్ ల ఆధ్వర్యంలో ఆ ప్రాంత ప్రజలు,యువత వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతాలు పలికారు.

**వినాయక చవితి మహోత్స వాలు భక్తి, శాంతి, ఐక్యతకు ప్రతీక :** వినాయక చవితి మహోత్స వాలు



భక్తి, శాంతి, ఐక్యతకు ప్రతీక అని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.గరుగుపల్లెలో ఏర్పాటైన 3 వినాయక మండపాలను ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తీర్థ ప్రసాదాలు అందించి శ్రీకాంత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. వినాయకుడి దీవెనలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలోబాలు, సురేంద్ర,ప్రసాద్, దేవేంద్ర,రమణ, సుబ్బారాయుడు, రాజు, బసవరాజు, గంగరాజు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రతి గ్రామానికి అందిస్తాం

బావికాడపల్లిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం కొరకు భూమిపూజ



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం లోని బావికాడపల్లి పంచాయతీలోని గ్రామ పంచాయతి రామలింగాపురం గ్రామంలో రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మరియు కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ మరియు దక్షిణపల్లి గ్రావెల్ రోడ్డు ప్రారంభోత్సవం చేయడం జరిగింది.ముక్కా రూపానంద రెడ్డి సారథ్యంలో,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నేతృత్వంలో అభివృద్ధి పథంలో నడుస్తున్న రైల్వే కోడూరు నియోజకవర్గం అని గ్రామస్తులు కొనియాడారు.పుల్లంపేట మండలంలోని బావికాడపల్లి పంచాయతీ రామలింగాపురం గ్రామంలో సీ.సీ రోడ్ పది లక్షల రూపాయల నిధులు తో పనులకు శుభారంభం జరిగింది. అనంతరం దక్షిణపల్లి గ్రామంలో పూర్తయిన పది లక్షల రూపాయల నిధులతో పూర్తయిన గ్రావెల్ రోడ్డుకురిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభం చేశారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రహదారి సదుపాయాలు అత్యంత కీలకమని, గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మరిన్ని పనులను త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు.అలాగేప్రభుత్వపథకాలద్వారా సాధ్యమైనంత వరకు మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు.అరవ శ్రీధర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రతి గ్రామంలోమౌలికవసతులను మెరుగు పరుస్తోందని, రోడ్డు నిర్మాణం, తాగునీటి వసతి, వైద్య సదుపాయం వంటి అవసరాలపై దృష్టి సారించి కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చెబుతుందని.. ప్రజల సహకారంతో ఇదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపడతామని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు అభివృద్ధి పనులు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేసి, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, ఆరే సుధాకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముద్ద సుభాష్ రెడ్డి వెంకట సుబ్బయ్య యాదవ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రయ్య నాయుడు, మాజీ మండలాధ్యక్షులు కృష్ణమనాయుడు,నారాయణ నాయుడు, ఆదినారా యణ రెడ్డి, రాజారెడ్డి, బీముశేఖర్ రెడ్డి మణి రెడ్డి,పంజగలవెంకటసుబ్బయ్య,రజినీకాంత్ రెడ్డి, మారోతుమల్లికార్జునలాయర్ హనుమంత నాయుడుపిడికిటిసంతోష్ కర్ణం రాజనాయుడు,పచ్చ హరి, రెడ్డి నాయుడు నరసింహులు పసుపులేటి వెంకటరమణ మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి యాజమాన్య హక్కు కల్పించడమే స్వామిత్వ సర్వే లక్ష్యం

ఎంపీడీవో జయశ్రీ



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** ప్రతి ఇంటికి యాజమాన్య హక్కు కల్పించడమే స్వామిత్వ సర్వే ప్రధాన ఉద్దేశమని ఎంపీడీవో జయశ్రీ తెలిపారు.మండలంలోని అనంతయ్యగారి పల్లిలో జరుగుతున్న స్వామిత్వ సర్వే పనులను ఆమె మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో స్వామిత్వ సర్వే కొనసాగుతున్నదని, గ్రామస్తులు అధికారులు నిర్వహిస్తున్న సర్వేకు సహకరించాలని కోరారు.ప్రతి ఇంటిని సర్వే చేసి వారికి యాజమాన్య హక్కుపత్రాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రతి గృహానికి సరిహద్దులు ఖచ్చితంగా కొలిచి రికార్డుల్లో నమోదు చేసి, ఎలాంటి తగాదాలు లేకుండా పక్కా యాజమాన్య పత్రాలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజలు ముందుకు వచ్చి తమ గృహాల కొలతలు నమోదు చేయించుకోవాలని, సర్వే అధికారులకు సహకరించాలని ఎంపీడీవో జయశ్రీ పిలుపునిచ్చారు.

# సెప్టెంబర్ 6న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణంలో ఐటిఐ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో చలో విజయవాడ పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మదనమోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని 6న తలపెట్టిన చలో విజయవాడకు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ హక్కుల కోసం ఉద్యమించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న నేటికీ విద్యారంగ సమస్యల పైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్కడ చర్చించిన దాఖలాలు లేవన్నారు. పాఠశాలల, కళాశాలలోకి విద్యార్థి సంఘాల అనుమతి లేదంటూ ఇచ్చినటువంటి జీవోలను ఉపసంహరించు కోవాలని, పెండింగ్ లోఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను 6400 కోట్లు రూపాయలను విడుదల చేయాలని సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నెలకు



ధరలకు అనుగుణంగా మిస్ కాస్మొటిక్ ఛార్జీలు 3000 పెంచాలని ఏయుడైడ్ విద్యా సంస్థలపై విద్యాసంస్థలను నెరవేర్యం చేస్తున్న జీవో నెంబర్ 42, 35 రద్దు చేయాలని యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి ఖాళీలను భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగానిర్లక్ష్యం చేస్తుంది. సంక్షేమ హాస్టల్స్ ఖాళీగా ఉన్న కమాటి, కుక్కు, హాస్టల్ వార్డెన్ పోస్టులను భర్తీ చేయడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తా ఉన్నది. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ పీస్ నెంబర్స్ మెంట్ 6400 కోట్లు బకాయిలు ఉన్నప్పటికీ దశలవారుగా విడుదలు చేస్తామని చెప్పి మూడు తపాలుమాత్రమే విడుదల చేసి మిగిలినది పెండింగ్ పెట్టేటువంటి పరిస్థితి ఉందన్నారు. ఇలాంటి సమస్యలు అన్నిటిని పైన 6తేదీన తలపెట్టిన చలో విజయవాడను విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని మన హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు హర్షవర్ధన్,బాబు,మహేష్,మనోజ్, శివ, పెంచలయ్య,రామచెతన్య,హేమంత్, వినయ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వభూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలియజేశారు బుధవారం సంబేపల్లి మండలం శెట్టిపల్లి గ్రామం బుర్రవాండ్ల పల్లెలో సర్వే నెంబర్ 162/5 లోని కొంత ప్రభుత్వ భూమి ( గుట్ట )ని అదే గ్రామానికి చెందిన గోపగానిరెడ్డయ్యఅనేవ్యక్తి ఆక్రమించాడని ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు రావడంతో సంబంధిత భూమిని సర్వే చేయాలని వీఆర్వో ,సర్వేయర్ తెలియజేసినట్లుతెలిపారుఅట్టభూమిని సర్వే చేయగా ప్రభుత్వ భూమిగా గుర్తించినట్లు తెలిపారు ఈ మేరకు వీఆర్వో సౌజన్య హెచ్చరిక బోర్డునుఏర్పాటుచేశారు,సదరుభూమిని ఎవరైనా ఆక్రమించిన, అక్రమ కట్టాల నిర్మించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# విద్యార్థులు నూతన ఆవిష్కరణలు,పరిశోధనలపై దృష్టి సారించాలి

▪ విద్యార్థులకు ప్రముఖుల సూచనలు ▪ మిట్స్ యూనివర్సిటీలో ఎంసిఏ,ఎంబిఏ తరగతుల ప్రారంభం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు ఎం.బి.ఏ,ఎం.సి.ఏ ఎం.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శివ మహేష్ టంగుటూరు,ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ (ఐఎస్ఎఫ్) సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ బెంగళూరు పాల్గొన్నారు.ముఖ్య అతిథి మరియుయూనివర్సిటీ ప్రో–ఛాన్సలర్ ఎన్.ద్వారకా నాథ్, వైస్ చాన్సుల్లర్ (ఇంచార్జి),డాక్టర్ సి.యువ రాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్,డీన్ ఇంటర్నే షనల్ డాక్టర్ శ్రీమంత బసు,ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ భానుశ్రీ,ఎం.సి.ఏ విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ శివ మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలో జరుగుతున్న టెక్నాలజీ మరియు నూతన అంశాల గురించి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు అందరూ ఒక దశ అనగా బ్యాచిలర్స్ ను పూర్తి చేసుకొని ఇక్కడ పోస్ట్ గ్రాడ్యుయేట్ అయిన ఎం.బి.ఏ,ఎం.సి.ఏ ఎం.టెక్ కోర్సులు అడ్మిషన్స్ పొందారన్నారు.ముఖ్యంగా విద్యార్థులు వ్యాపారవేత్తలుగా మారడానికి టెక్నాలజీపై ఉండాలని,వ్యాపారవేత్తలు అవడానికి కోర్స్ ముఖ్యం కాదని ఆయన అన్నారు.ఇక్కడ ఉన్న మూడు వివిద రకాల కోర్స్ విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి నూతన ఆవిష్కరణలకు పునాది వేయాలన్నారు. ఇక్కడ మెరుగైన అధ్యా పకులు ఉన్నారని,వారిని సాకాలంలో ఉపయోగించుకొని పరిశోధనలు చేయాలనీ ఆయన అన్నారు.ఈ యూనివర్సిటీలో ఆలోచన భాండాగారమును ప్రతి విద్యార్థి ఉపయోగించుకొని వారికి ఉన్న మంచి ఐడియాలను ఇతరులతో షేర్ చేసుకోలేని అన్నారు.తద్వారా మల్టీ డిసిప్లినరీ ప్రాజెక్టులు ఉత్పా





దనకు వీలు ఉంటుందని ఆయన అన్నారు.నేను బయో మెడికల్ ఇంజనీరింగ్ విద్యార్థిని అని,కానీ నేను కంపెనీ స్థాపించడానికి నా ఐడియా ద్వారా ఒక కంపెనీని స్థాపించానని ఆయన అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో సాధించే ఆలోచనలను కార్యరూపం దాల్చడానికి కావలసిన వనరులను సమకూర్చుకొనేలాఉండాలన్నారు.ఉద్యోగ అవకాశాలకుకొరత లేదని,ఎన్నో పేరుమోసిన కంపెనీలు ఎంతో మందికి ఉద్యోగావకాశాలు కలిపిస్తున్నారని కానీమనంకంపెనీసాధించేస్థాయికి ఎదగాలన్నారు. యూనివర్సిటీలో ఉన్న ల్యాబ్స్,మౌలిక సదుపాయాలు,లైబ్రరీ మొదలైన వాటిని సకాలంలో వాడాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు.విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఎన్నో సదవకాశాలు ఉన్నాయన్నారు.

# ట్రాఫిక్ సమస్య తీరేది ఎప్పుడో...?

ఇష్ట రాజ్యాంగ రోడ్డుపై వాహనాలు...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై 42 పై నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పెరుగుతున్న పట్టణ జనాభాతో పాటు రోడ్ల ఆక్రమణతో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు తీవ్రమవుతోంది.మార్కెట్ యార్డ్ జాతీయ రహదారికి పక్కన ఉండడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.ఒక వైపు వాహ నాలు పెరుగుతుండడం మరో వైపు ఆక్రమణలతో రోడ్లు కుంచించుకుపోవడంతో ట్రాఫిక్ నియంత్రణ కష్టసాధ్యంగా మారింది. ముఖ్యంగా ప్రధాన రోడ్డు కానుకొని సర్వీసు రోడ్డు ఉన్న ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ద్విచక్ర వాహనాలు రోడ్లన్నీ సగం వరకు ఆక్రమణలతో నిండిపోయి వాహన దారులు,పాదాచారులు రోడ్డుపై వెళ్లడానికి వీలులేకుండా ఉంటోంది.టమోటా మార్కెట్ యార్డ్ కు రోజు నిత్యం వందలాది వాహనాలు వచ్చి ఇష్ట రాజ్యాంగ రోడ్డుపైవాహనాలునిలిపివేయడంతోజాతీయరహ దారి ఇరువైపుల కిలోమీటర్ల మేర వాహనాలను నిలిచిపోతున్నాయి.ఈ సమస్యతో పాదాచార్యులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.ట్రాఫిక్ సమస్యతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే ట్రాఫిక్‌సమస్యమరింత తీవ్రం కాక తప్పదని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు.

# వేడుకలు విజయవంతం చేసిన జన సైనికులకు ధన్యవాదాలు

▪ పిఠాపురం తాలూకా అనిపించుకున్నారు ▪ జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** ఇంతటి ఘన విజయాన్ని మండలస్థాయిలోనిర్వహిస్తే రాయలసీమ స్థాయిలో జరిగినంత వేడుక కనపడింది దానికి కారణం కమిటీలుగా ఏర్పడిన జన సైనికులతోనే సాధ్యమని పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని నిరూపించు కున్నారని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర, వెల్లడించారు. ఈ సందర్భంగా బుధవారం, చిట్వేలి లోని జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం జనసేన నాయకులు మాదాసు నరసింహ ,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తాతం శెట్టి నాగేంద్ర ,మాట్లాడుతూ ఇంతటి విజయం కావడానికి కారణం కమిటీలుగా ఏర్పాటు చేసుకున్నామని ఆహ్వాన కమిటీ, ఫుడ్ కమిటీ, రక్తదాన శిబిరం కమిటీ, స్టేజ్‌కమిటీ , అవార్డ్స్ కమిటీ, మీడియా కోఆర్డినేట్ కమిటీ,ప్రచార కమిటీ, ఇలా ఏర్పాటు చేసుకోవడం ద్వారా నాయకులు జనసైనికులు సమిష్టిగా కృషి ఫలితం అధినేత పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి అన్నారు, ప్రతి కమిటీ లో ఉన్నవారు నిద్రాహారాలు మాని కృషిచేసి ఈ విజయానికి కారుకులయ్యార న్నారు. 100% వారు పని చేస్తే రాష్ట్రస్థాయిలో ఈ వేడుకలు గుర్తింపును తీసుకొచ్చాయన్నారు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సహకారం మరువలేమన్నారు. వారితో పాటు పోలీసుల సహకారం కూడా ఈ కార్యక్రమానికి తోడై వారి సహకారం తో పూరి స్థాయిలో ఎటువంటి జరగకుండా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారని ఈ సందర్భంగా వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఇక్కడ నిర్వహించినటువంటి సేవా కార్యక్రమాలు వాడవాడలా తెలిపిన ఘనత ప్రపంచమంతా చూసిన వారంతా ఇంత సహకారం అందించిన మీడియా మిత్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. సేవ అంటే జనసేన అధినేత ఇచ్చిన స్ఫూర్తిని నింపేందుకే 40 మంది గిరిజన మహిళలకు చీరల పంపిణీ పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తర్ణత సాధించిన విద్యార్థులకునగదుప్రోత్సాహం ఐదు మండలాల్లోని కవులు రైతులను గుర్తించి పంటలు నష్టపోయి పేదరికంలో ఉన్న ఆ రైతుకు ఆర్థిక సహాయాన్ని అందజేసి రక్తదాన శిబిరంలో సాటి మనిషికి అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మేమున్నామని జనసైనికులురక్తదానంచేసిసేవకులుగా నిలిచాం న్నారు. రాబోవు రోజుల్లో ప్రజల సమస్యలపై గ్రామాల్లో తిరిగి వారి సమస్యల పరిష్కారం కోసం కూడా జనసైనికులు మన అధినేత చెప్పిన మాటల విధంగా నడిచి సేవా మార్గంలో అడుగులు వేయాలని ఆయన నాయకులను జనసైనికులను కోరారు. ఇంతటి విజయానికి కారకులైన చిట్వేలి లోని జనసేన నాయకులు జనసైనికులు ప్రతి ఒక్కరికిపేరుపేరునాఅభినందనలు తెలియజేస్తు న్నానని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుపాకుల పెంచలయ్య, కంచర్ల సుధీర్ కుమార్ రెడ్డి, పెద్దం గారి సాయి, మద్దూరి మన్మధ, పగడాల శివకుమార్, జనసేన మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, కొని శెట్టి చక్రి, పసల శివ, కావేరి అవినాష్, పవన్ రాజు, మాదాసు శివ, పగడాల భరత్ కుమార్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా [ఎరువుల] కొరత లేకుండా చూస్తాం

– వ్యవసాయ శాఖ అధికారి నవీన్ కుమార్ వెల్లడి

– డిఏపి బస్తాలను పరిశీలించిన ఏవో,జంగాల వెంకటరమణ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఖరీఫ్ సీజనులో రైతులకు ఎరువుల (డిఏపి) కష్టాలను రానివ్వమని మదనపల్లి వ్యవసాయ శాఖ అధికారి నవీన్ కుమార్ వెల్లడించారు.బుధవారం ఉదయం మదనపల్లి పట్టణంలోని పలు ఎరువులు దుకాణాలను నవీన్ కుమార్ తనిఖీలు నిర్వహించారు. ఎరువులు, క్రిమిసంహారక మందులకు సంబంధించి ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. అధిక రేట్లకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్య ంగా డిఏపి బ్లాక్ మార్కెట్టుకు తగలకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లువెల్లడించారు.ప్రతి ఎరువుల దుకాణం ముందు స్టాకు,ధరల పట్టికను ఏర్పాటుచేయాలని సూచించారు.అనంతరం అంకిశెట్టిపల్లిలో డిఏపి బస్తాలను పరిశీలనచేశారు.డిఏపికష్టాలనుతీర్చేలా13.50 టన్నుల బస్తాలను అంకిశెట్టి పల్లిలో సిద్ధంగా ఉంచారు.ఈ సరుకును ఏవో నవీన్ కుమార్,తెలుగుదేశం పార్టీ గ్రామ పంచాయతీ ఇంచార్జ్ జంగాల వెంకటరమణ పరిశీలించారు.

# తాకట్టు బంగారంపై పోలీసుల విచారణ

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** జిల్లాలోని చిన్నమండెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మహిళ హత్య కేసులో నిందితుడు బంగారు గొలుసు తాకట్టు పెట్టిన సంఘటనపై సిఐ వరప్రసాద్ విచారించారు.మడితాడు పంచాయతీ ఎగువ నాయని వారి పల్లెకు చెందిన శివప్రసాద్ చిన్న మండెం మండలం కేశాపురం చెందిన లక్ష్మి దేవి అనే మహిళను హత్య చేసి ఆమె బంగారు గొలుసు దొంగిలించారు. దానిని తీసుకు వచ్చి సుండుపల్లెలోని కీర్తన గోల్డ్ లోన్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టినట్లు పోలీసుల విచారణలో వెల్లడించదంతో విషయాన్ని నిర్ధారించు కోవడంలో భాగంగా రాయచోటి రూరల్ సిఐ సుండుపల్లెలోని కీర్తన ఫైనాన్స్‌కు వచ్చి సిబ్బందిని స్థానిక విచారించారు. విచారణలో చిన్నమండెం ఎస్ ఐ సుధాకర్ వున్నారు.



# గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొబైల్ – ఆధార్ క్యాంపులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

▪ గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న మండలాల్లో క్యాంపుల నిర్వహణ ▪ గిరిజన ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలి



**రాయచోటి,మేజర్‌న్యూస్ :** బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మొబైల్–ఆధార్ క్యాంపులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న మండలాలలో మొబైల్–ఆధార్ క్యాంపులు నిర్వహించబడతాయని, సంబంధిత మండలాల సచివాలయాలలో క్యాంపులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ క్యాంపులలో ఆధార్ కార్డు లేని వారు నూతన కార్డు కోసం ఎన్రోల్మెంట్, ఆధార్ కార్డులో మార్పులు, బయోమెట్రిక్ అప్డేట్ తదితర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సేవలను గిరిజన ప్రజలు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. మొబైల్ ఆధార్ క్యాంపును ప్రారంభించిన అనంతరం బొల్లెపల్లి అసిస్టెంట్ అనే పిల్లవాడికి సంబంధించిన ఆధార్ అప్డేట్ చేసి సంబంధిత ఫారంను పిల్లవాడికి జిల్లా కలెక్టర్ అందజేశారు.



## త్వరగా గృహాలు పూర్తి చేసుకోవాలి : డి.ఈ మురళి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం జాగు వారి పల్లి, దలవాయిపల్లి, కొత్తపేట, అనంతపల్లి గృహ నిర్మాణ లేఔట్స్‌లో లబ్ధిదారులతో డి.ఈ. మురళి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ దశల్లో ఆగి ఉన్న గృహాలన్నీ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు అదనపు నిధులు మంజూరు చేస్తోందని, అందుకు అనుగుణంగా లబ్ధిదారులు ముందుకొచ్చి తమకేటాయించినగృహాలనుపూర్తిచేసి, త్వరలో జరగబోయే గృహప్రవేశాలకు శ్రీకారం చుట్టాలని కోరారు. గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి ఎంపీడీవో జయశ్రీతో సమన్వయం చేసుకోవాలని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయసిబ్బంది,పంచాయతీకార్యదర్శులుఅందరూ కలిసికట్టుగా పనిచేస్తే ప్రభుత్వ లక్ష్యాలను త్వరగా చేరుకోవచ్చని డి.ఈ. మురళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ హౌసింగ్ విజయ్‌కుమార్, సి.ఓ గౌస్‌ఖాన్ పాల్గొన్నారు.



## వినాయక స్వామి లడ్డువేలం



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని బుర్రం దిన్నే పల్లి హరిజనవాడలో మంగళవారం రాత్రి వినాయక స్వామి లడ్డు వేలం పాటలో సుండుపల్లి బాలాజీ నగర్ కు చెందిన ఊటుకూరు కుమార్ వేలం పాటపాడి 35వేలరూపాయలకు లడ్డునుకైవసంచేసుకున్నారు. వినాయక స్వామిభక్తులు వెంకటేష్‌రెడ్డికళ్యాణ్‌మహేష్ సాయికిరణ్ భరత్ రామ్ పాల్గొన్నారు

## వరాహి కేఫ్ అండ్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వవిప్ అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రెడ్డిపల్లి కట్ట ఆవరణలో కొత్తగా నిర్మించిన వరాహికేఫ్ అండ్ రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కటికం నవీన్ కుమార్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ రిబ్బన్ కటింగ్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధునిక వసతులు కలిగిన ఆహార కేంద్రాలు ప్రారంభమవడం ఆనందదాయకమని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు యువతకు ప్రోత్సాహకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, మార్కెట్‌యార్డ్‌చైర్మన్ వరలక్ష్మి చంద్ర, వెంకటేష్ మొదలగువారు పాల్గొన్నారు.



# ఉచిత శిక్షణ ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు మండలం స్థానిక గిరిజమ్మ వీధిలోని గ్లోబల్ సర్వీస్ ట్రస్ట్ టైలరింగ్ శిక్షణా కేంద్రము నందు టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలకు ఉచిత శిక్షణలు, ఉపాధి అవకాశాలపై ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి అవగాహనసదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ ఆర్సీటీ కో ఆర్డినేటర్ కె.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కడప శివారు ప్రాంతంలోని కెనరా బ్యాంక్ ఆర్సీటీ కేంద్రము నందు ప్రతినెలా మహిళలకు టైలరింగ్, మగ్గంవర్క్, జ్యూట్, పెయింటింగ్ మరియు యువకులకు ఫోటోగ్రఫీ, డ్రైవింగ్, హౌస్ వైరింగ్ వంటి అంశాలపై ఉచిత శిక్షణా కార్యక్రమాలు జరుగుగున్నాయని శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజనం సదుపాయంతో పాటు మెటీరియల్ కూడా ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి మహిళలకు టైలరింగ్, బ్యూటీ పార్లర్ మనేజ్మెంట్‌పై నెల రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తున్నామని 18 సంవత్సరాలు వయస్సు నిండిన కడప అన్నమయ్య జిల్లాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేయూకోవాలన్నారు. ట్రస్ట్ చైర్మన్ కె.పార్థసారధి మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందుటకు ట్రస్ట్ ద్వారా సహకరిస్తామన్నారు. బ్యాంకు లోన్లు, సబ్సిడీ అవకాశాలు పొందటానికి ఉపయోగపడే ఉద్యమ్ సర్టిఫికెట్ ఉచితంగా ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ కో ఆర్డినేటర్ ముస్కీనా , మహిళలు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా వినాయకుడినీ సాగ నంపిన గాండ్లవీధి ప్రజలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్** : రైల్వేకోడూరు మండలం స్థానిక గాండ్ల వీధిలో ఎంతో అంగరంగ వైభవంగా ఏడు రోజులు పాటు వినాయక చవితి మొదలు ఈ ఏడు రోజులు స్వామివారి ప్రతిరోజు ఉదయానఅర్చనలుప్రసాదాలుతిరిగి మళ్లీ సాయంత్రం అర్చనలు ప్రసాదాలు ఆయనకు అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వహణ కమిటీ వారు తెలిపారు అంతేకాకుండా నిన్న ఏడవ రోజు కావడంతో వినాయకుడికి ఎంతో ఘనంగా గజమాలను సమర్పించి అనంతరం ఉట్టికొట్టి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ రంగులు పూసుకుని ఉల్లాసంగా సంతోషంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం లడ్డు వేలంపాటను నిర్వహించడం ఆ వేలం పాటలు పోటాపోటీగా వేలంపాటలో నిర్వహించడం జరిగి నది. ఆ తరువాత వేలం పాట 50 ఒక వెయ్యి రూపాయలు హరీష్ అనే భక్తుడు పాట పాడి లడ్డును కైవసం చేసుకోవడం జరిగినది. మరి ఒక చోట ఉత్తరాది హేమంత్ వేలం పాట 31,500 రూపాయలు పాడినారు లడ్డును పాడిన తర్వాత వాళ్ళ ఇంటికి మేళతాళాలతో తీసుకొని వెళ్లడం జరుగుతుంది. ఇది అనాది నుంచి వస్తున్న ఆనవాయితీ అనంతరం వినాయకుని వీధి వీధినా ఊరేగించుకుంటూ మేళతాళాలతో డీజే లతో ఆయనను చివరగా సాగనంపడం జరిగినదని గాండ్ల వీధి వినాయక కమిటీ వారు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బైసాని కిరణ్ కుమార్,వాకచర్ల నరసింహప్రసాద్, బద్రి మోహన్‌కృష్ణ,నల్లంశెట్టిమునిచంద్ర, నారాయణ, నాని,సుధీర్, హరీ,మణి,నవీన్,ప్రణయ్, సీను, టెంకాయల లక్ష్మయ్య,గుంటూరు నాగేంద్ర,బాలు, పవన్,రాజేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.



# అన్నిదానాలలోకెల్లా నేత్రదానం ఎంతో గొప్పది

**– మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కోటేశ్వరి వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నేత్రదానం ఒక గొప్ప కార్యమని మదనపల్లె ప్రభుత్వాసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కోటేశ్వరి పేర్కొన్నారు. నేత్రదానం పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు నేత్రదాన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ డాక్టర్ కోటేశ్వరి మాట్లాడుతూ మరణానంతరం తమ కళ్లను దానం చేయడం ద్వారా దాతలు కార్నియాను మార్పిడి చేయించుకున్న ఇద్దరు వ్యక్తులకు ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందన్నారు. ఇది మతాన్ని, సామాజిక ఒత్తిడిని అధిగమించి,అంధత్వాన్ని నయం చేయడానికి, ఎంతోమంది జీవితాలను మెరుగు పరచడానికి సహాయపడుతుందని వివరించారు. నేత్రదానం చేసే వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని,అదేవిధంగా వారి మరణానంతరం అంత్యక్రియలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నేత్రాలను సేకరించడం జరుగుతుందన్నారు. నేత్రదానం ద్వారా ఓ ఇద్దరికి చూపునిచ్చే మహా భాగ్యం కలుగుతుందని వివరించారు. కావున ప్రతి ఒక్కరు నేత్రదానంపై అవగాహన కలిగి,తమ మరణానంతరం కూడా ఈ లోకాన్ని చూడగలిగే గొప్ప అవకాశాన్ని కన్నుల ద్వారా మరొకరికి ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలోప్రభుత్వఆసుపత్రి వైద్యులు, ఆప్తాలమిక్ టెక్నీషియన్ ఆజాద్,సిబ్బంది పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**– గ్రామపంచాయతీ భూమిని కాపాడాలి – సబ్ కలెక్టరుకి బీవైఎస్ నాయకుల వినతి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : మండలంలోని తట్టివారిపల్లి సర్వే నెంబర్ 88,89,91 గల గ్రామ పంచాయతీకి చెందిన భూమిని కాపాడటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి,అవినీతి అధికారులపై తక్షణమేచర్యలుతీసుకోవాలని బహుజన యువసేన ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ గ్రామప్రజల ప్రయోజనం కోసం దివంగత డి.వెంకటరమణ మరియు దివంగత డి.తాయారమ్మలు తట్టివారిపల్లి సర్వే నెంబర్ 88,89,91లో గల గ్రామ పంచాయతీకి ఒక భూమిని దానంగా ఇచ్చారన్నారు. ఈ భూమిని పంచాయతీ అవసరాలకు మరియు ప్రజల శ్రేయస్సుకు ఉపయోగించాలని వారి ఉద్దేశ్యమని ?అయితే ఈ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకుని ఇతరులకు విక్రయించారన్నారు. ఈ విషయంలో అప్పటి పంచాయతీ అధికారులు ఆక్రమ ఆక్రమణదారులపై 2010లో ఒక క్రిమినల్ కేసు దాఖలు చేశారు.కేసు విచారణ సమయంలో పంచాయతీ అధికారులు తమ నిర్లక్ష్యం అవినీతి కారణంగా కోర్టుకు సరైన ఆధారా లనుఅవసరమైన పత్రాలను సమర్పించడంలో విఫలమయ్యారన్నారు. దీనివల్ల వల్ల కేసు ప్రైవేట్ వ్యక్తులకు జులై 29,2025వ తేదీన అనుకూలంగా తీర్పు వచ్చింది. తద్వారా పంచాయతీ తన విలువైన భూమిని కోల్పోయింది. కావున ఎంతో విలువైన గ్రామపంచాయతీ భూమిని నిర్లక్ష్యంతో అవినీతికి పాల్పడి,కోల్పోవడానికి కారణమైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకుని,కేసును మళ్ళీ కోర్టులో అప్పీల్ చేసి,దివంగత డి.వెంకట రమణ, డి.తాయారమ్మ దానం చేసిన అసలు పత్రాలను ఇతర సంబంధిత ఆధారాలను కోర్టుకు సమర్పించి పంచాయతీ భూమిని కాపాడాలని పునీత్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు హరికృష్ణ,జిలాని బాషా,శ్రీనివాసులు, శశి కుమార్, వినయ్, ఉదయ్,కుమార్,సాయి కిరణ్,జగదీష్ ,బాలకృష్ణ,సంతోష్ తదితరులుపాల్గొన్నారు.



# బాలికల జూనియర్ కళాశాల ఆణిముత్యం చామంతుల నవ్య దీపిక

- ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి ప్రశంసలు
- మెడిసిన్ సీటు సాధించిన వేళ సన్మానం,ఆర్థిక సాయం



**మదనపల్లె,మేజర్ న్యూస్** : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థిని చామంతుల నవ్య దీపిక ఎంబీబీఎస్ కడప రిమ్స్ మెడికల్ కాలేజీలో ఫ్రీసీట్ సాధించినసందర్భంగాప్రిన్సిపల్గోపతి బాలకృష్ణ మూర్తి అధ్యక్షతన విద్యార్థిని,ఆమె తల్లి దండ్రులను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలకు వన్నెతెచ్చిన విద్యార్థిని కళాశాలకే కాకుండా మదనపల్లికే వన్నె తీసుకొచ్చారన్నారు.తోటి విద్యార్థినులు కూడ నవ్య దీపికను స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి చదివి భవిష్యత్తులో మరిన్ని మెడికల్,ఇంజనీరింగ్, అగ్రికల్చరల్ సీట్లు సాధించాలని ఆకాంక్షించారు. అందుకు తగిన శిక్షణ కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ అంద జేయడం జరుగుతుందన్నారు. బోటనిఅధ్యాపకురాలు శ్రీదేవి రెండు సంవత్సరాలు నవ్య దీపికకు శిక్షణ ఇస్తూ మెడికల్ సీట్ సాధనలో మార్గదర్శకమైందన్నారు.అలాగే నవోదయ కళాశాల సౌజన్యంతో స్కాలర్షిప్,స్టడీ మెటీరియల్ ఆన్లైన్ క్లాసెస్ ఏర్పాటు చేయడం జరిగిందని, కళాశాల అందజేసిన చేయూతతో నవ్య దీపిక మదనపల్లి బాలికల జూనియర్ కళాశాల నుండి మెడికల్ సీట్ సాధన చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.ఈ సందర్భంగా ఫిజిక్స్ లెక్చరర్ చంద్రమోహన్,శ్రీదేవి,సాయి శంకర్ రెడ్డి,ఇతర అధ్యాపక బృందం అమ్మాయి సాధించిన విజయాన్ని మెచ్చుకున్నారు.బాటనీ లెక్చరర్ శ్రీదేవి రూ.10 వేలు,ప్రిన్సిపల్ ఫిజిక్స్ లెక్చరర్ చంద్ర మోహన్ మరో ఐదు వేల రూపాయల వెరసి 15 వేల రూపాయలు బాలికకు బహుమతిగా అంద జేయడం జరిగిందని వెల్లడించారు.బాలిక తండ్రి సామాన్య ఆటో డ్రైవర్ ఇలాంటి పేదింటి బిడ్డలు కళాశాలనుండిఇంజనీరింగ్,మెడికల్, అగ్రికల్చరల్ విభాగాల్లో కళాశాల నుండి ఎంపికవుతున్నారని, ఇది ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు.



# రైతుల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా పనిచేయండి

– సింగం రామకృష్ణారెడ్డికి నర్రెడ్డి తులసి రెడ్డి సూచనలు

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమితులైన సింగం రామకృష్ణారెడ్డిని మాజీ ఎంపీ,మాజీ జెడ్పీ చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం పులివెందుల నియోజకవర్గం, వేంపల్లి లోని తులసిరెడ్డి స్వగృహంలో ఇటీవల రాష్ట్ర కిసాన్ ఉపాధ్యక్షులుగానియమితులైనసింగం రామ కృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో వీరిద్దరూ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఏళ్లుగా కలిసిమెలిసి ఉంటున్న సింగం రామకృష్ణారెడ్డి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకునేలా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.ఈ నేపథ్యంలోరామకృష్ణారెడ్డినితులసి రెడ్డి తన ఇంటికి ఆహ్వానించిఘనంగా సన్మానించారు. రైతులు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేసేలా అనేక ఉద్యమాలు,నిరసన కార్యక్రమాలు చేయాలని ఆయనకుసూచించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్న నేపథ్యంలో వారికిఅండగా నిలవాలని తెలియజేశారు. రాహుల్



గాంధీ ప్రధానమంత్రి అయితే రైతుల సమస్యలు ఉండవన్నవిషయాన్నితెలియజేయాలని సూచిం చారు.తనను ఘనంగా సన్మానించినందుకు తులసి రెడ్డికిసింగం రామకృష్ణారెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమరనాథ్ రెడ్డి,చెన్నక్రిష్ణ, రాజు,మంగు నాయక్,తిరుపాల్ పాల్గొన్నారు.

# ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

– స్వచ్ఛంధంగా పాల్గొన్న విద్యార్థులు,అధ్యాపకులు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : పుంగనూరు రోడ్డులోనిఆదిత్యఇంజినీరింగ్ కళాశాల మదనపల్లెలో బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, లయన్స్ క్లబ్ మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు.సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు,సిబ్బంది పెద్దసంఖ్యలో స్వచ్ఛంధంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ రక్తదానం అనేది మనిషి చేయ గలిగిన గొప్ప సేవ. ఒక్కరక్తదాత ఇచ్చిన రక్తం అనేకమంది ప్రాణాలను కాపాడగలదన్నారు.ముఖ్యంగా యువత రక్తదానంలో ముందుండటం సమాజానికి ఆదర్శప్రాయమని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా సేవా కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొనడం చాలా ఆనందదాయకం.రక్తదానం ఒక పవిత్రమైన బాధ్యత,ఈ శిబిరం ద్వారా విద్యార్థులు సామాజిక చైతన్యాన్ని ప్రదర్శించారన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 106 మంది విద్యార్థులు అధ్యాపకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి వై.అరుణ్ కుమార్ రెడ్డి,హెచ్ అండ్ ఎస్.విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి,లయన్స్ క్లబ్ జెడ్.సి భాస్కరాచారి,పీఆర్ఓ గౌతమ్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్



**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్:** చిన్న ముక్క పల్లి-2 లోని రైతు సేవ కేంద్రం రాయచోటి లోని ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులలో అందుబాటులో ఉన్న యూరియాస్ టాక్ పై బుధవారం ఉదయం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మిక తనిఖీ చేశారు. చిన్న ముక్క పల్లి -2 లోని రైతు సేవ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ నిలువచేసిన యూరియా స్టాక్ ను పరిశీలించి వ్యవసాయ అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ రాయచోటి తాసిల్దార్ నరసింహా కుమార్తో కలిసి రాయచోటి లోని జాఫర్ సాబ్ ఫర్టిలైజర్ షాపును ఆకస్మిక తనిఖీ చేసి ఆ షాపు యాజమాన్యం నిర్వహిస్తున్న రిజిస్టర్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం దిగువ అబ్బవరం గ్రామంలో జరుగుతున్న స్వామిత్ర సర్వే కార్యక్రమాన్ని పరిశీలించి మండల సర్వేయర్ కు మరియు పంచాయతీ సెక్రెటరీ తగు సూచనలు జారీ చేశారు.



# పనిచేసినచోట గుర్తింపు తెచ్చుకోవాలి

యుటిఎఫ్ నాయకుడు శ్రీధర్ రెడ్డి



**సుండుపల్లి మేజర్ న్యూస్** : ఉపధ్యాయ వృత్తిలోకి అడుగు పెట్టినప్పటి నుంచి పనిచేసిన చోట గుర్తింపు తెచ్చుకుంటే ఆయా పాఠశాలల పరిధిలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఎప్పటికీ గుర్తింపు ఉం టుందని యుటిఎఫ్ జిల్లా కార్య దర్శి శ్రీధర్ రెడ్డి పేర్కొ న్నారు. బుధవారం మండలం లోని ముడుం పాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంటిఎస్ టీచర్ గాపనిచేస్తూ రమేష్బాబు ఇటీవలపదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు రమేష్ బాబు ను యుటిఎఫ్ మండల శాఖ తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు శంకర్ ఉపాధ్యాయులు శశికరణ్ వెంకటరమణ నాగేందర్ రెడ్డి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి రైతులకు సరైన ధర అమలు చేయాలని సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం:ఏపీ రైతు సంఘం సిఐటియు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కోడూరు చిట్వేలి ఓబులవారిపల్లి పుల్లంపేట పెనగలూరు మండలాల్లో బొప్పాయి రైతులు 15 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారని కోడూరులో బయట ప్రాంతాల నుంచి వచ్చిన సేట్లు స్థానిక మధ్య దళారులు సిండికేట్ఐ16 రూపాయల నుండి ఐదు రూపాయలకి ధర తగ్గించారని రైతుల ఆందోళనలతో ఆగస్టు 1జిల్లా కలెక్టర్ జోక్యంతో సెట్లు దళారులతో ,రైతులు నాయకులతో కోడూరులో అనంతరాజుపేట ఆర్టికల్చర్ కాలేజీలో సమావేశమై ఆగస్టు 5 వరకు 9 రూపాయలు ఆరో తేదీ నుంచి పది రూపాయలు అమలు చేయాలని నిర్ణయించాలని గుర్తు చేశారు. ధర తగ్గించాలంటే తిరిగి సమావేశమై కలెక్టర్ నిర్ణయిస్తేనే ధర తగ్గించాలని హెచ్చరించారు.కానీ పది రోజులు మాత్రం తొమ్మిది రూపాయలు చేసారు. తిరిగి పది రూపాయలతో కొనుగోలు చేయాల్సింది పోయి ఏడు, ఐదు రూపాయలు వరకు ధర తగ్గించారని సబ్ కలెక్టర దృష్టికి రైతు సంఘం సిఐటియు ధర్నా చేసి వచ్చినప్పుడు తిరిగి సబ్ కలెక్టర్ ఆదేశాలతో పది రోజులు తొమ్మిది రూపాయలతో కొనుగోలు చేశారన్నారు. కానీ తిరిగి ఆగస్టు 26వ తేదీ నుండి బొప్పాయి ధర ఐదు రూపాయలకి తగ్గించేసారని రైతులకు మండిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు అప్పుల్లో కూరుకు పోతారని ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కనీసం రైతులు పెట్టిన పెట్టుబడి రావాలంటే కలెక్టర్ నిర్ణయించిన పది రూపాయలు ధరతో కొనుగోలు చేసే విధంగా అమలు చేయాలని కోరారు. అయితే గిట్టుబాటు కావాలంటే 15రూపాయలుతో కొను గోలు చేయాలని అన్నారు. ఏడాది కష్టపడిన రైతు శ్రమ వృధా అవుతుందన్నారు. బొప్పాయి పంట అయిపోయిం దని, పై అధికారులుకు తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చారని రైతు నాయకులు సబ్ కలెక్టర్ దృష్టి తీసుకెళ్లారు. 50% ఇంకా పంట ఉందని, మొదటి కోత ఇంకా చేయలేదని కొందరు అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పంట పొలాలను పరిశీలిస్తే వాస్తవ తెలుస్తాయన్నారు. దసరా దీపావళి నవంబర్ వరకు పంట కోతలు ఉంటాయని తెలిపారు. ధర తగ్గించి ఐదు రూపాయలు నిర్ణయించిన వారిపై చర్యలు తీసుకోవాలని తక్షణం గిట్టుబాటు ధర కలెక్టర్



నిర్ణయించిన పది రూపాయల అమలు చేయించాలని కోరారు. 2019 వరకు వ్యాపారస్తులకు లైసెన్స్ విధానం ఉండేదనికరోనాలో ఎత్తివేస్తారని తిరిగి పునరుద్ధరించాలని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ కంట్రోల్లో దళారులు సెట్లు ఉండాలంటే తప్పనిసరి లైసెన్స్ విధానం అమలు చేయాలని కోరారు. వంద కేజీలు సూట్ పేరుతో రైతులని దళారులు మోసం చేస్తు న్నారనిఆమెదృష్టికి తీసుకెళ్లారు. బొప్పాయి లోడ్ కొనుగోలు ధర రసీదులు ఇప్పించాలని. కలెక్టర్ నిర్ణయించిన ధరపైన అధికారులు చేత క్రాస్ చెక్ చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మామిడిపంటకు ఉల్లిపాయకు 12 రూపాయల లెక్కన ధర్ నిర్ణయిం చారనిబొప్పాయిని కూడా 15 రూపాయలు నిర్ణయించి మార్క్ పేడ్ ద్వారా కొనుగోలు చేయాలని దళారుల వ్యవస్థ రద్దు చేయాలని డైరెక్ట్గా ప్రభుత్వం కొనుగోలు చేయించి బొప్పాయి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్తో మాట్లాడి త్వరలో సమావేశపరిచి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేశామని ఆగస్టు 15 వరకు కొన్ని ఫిర్యాదులు వచ్చాయని దాన్ని ఉపయోగించుకోవాలని రైతులు ఫిర్యాదు చేసిందాన్ని బట్టి చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేల్ రవికుమార్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, చిట్వేల్ మండల అధ్యక్షులు, ఏదోటి.ఆదినారాయణ, కొత్తపల్లి ఈశ్వరయ్య వెంకటరమణ,హరి చరణ్ చౌదరి, కందుల. సుబ్రహ్మణ్యం నాయుడు, రైల్వే కోడూరు రైతు సంఘ నాయకులు, బి.శివకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కంపు కంపు మురికి కంపు : పేరుకుపోయిన చెత్త

■ ఏమీ పట్టనట్లు కే ఎస్ అగ్రహారం పంచాయతీఅధికారి ■ పై అధికారులు వచ్చి చూసినా ప్రయోజనం శూన్యం ■ కలెక్టర్ సారు మా ఊరి దిక్కు ఒకసారి రారూ



**చిట్వేలి, మేజర్ న్యూస్** : కంపు కంపు కుళ్ళు కంపు దోమల ఉత్పత్తి వెలగని వీధి దీపాలు అందని త్రాగునీరు వీటిపై స్పందించేది ఎవరు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పే వారే లేకపోయారు. పన్నులు వసూల్లో అక్కడి అధికారి దిట్ట పై అధికారులు కూడా బుట్టలో వేసుకుంటా డన్న ఆరోపణలు మెండుగా ఉన్నాయి. అది ఎక్కడ అనుకుంటున్నారా అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆనుకొని ఉన్న కే ఎస్ అగ్రహారం, గ్రామపంచాయతీ అంబేద్కర్ సర్కిల్ వద్ద తీరు ఇలా ఉంది మూడు సంవత్సరాల నుండి ఏమాత్రం ఆ ప్రాంతంలో చెత్తను తొలగించకుండా కాలవల్లో మురి గీ ఇష్టంగా ఆడదోమ పుట్టుకొస్తూ అక్కడి ప్రజలను జ్వరాల బారిన పడేస్తున్న అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారికి ఏమి పట్టదు పై అధికారులు వచ్చి చూసిన ప్రయోజనం సూన్యం అని ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ స్థాయిలో ఒక అంబేద్కర్ సర్కిల్లో వస్తున్న ఇంటి పన్ను వీధి దీపాల పన్ను నీటి పన్ను వీటికి జవాబు దారి ఎవరు పన్ను వసూలు తప్ప పనులు చేయరా మీరు అని ఆ ప్రాంతంలో వారు అడుగుతున్నారు. బోరు ఉంది మోటర్ ఉంది ఆ ప్రాంతంలో కనెక్షన్ ఇచ్చేందుకు ఆ అధికారికి మనసు ఒప్పడం లేదు. ఇక మండల పరిషత్ అభివృద్ధి అధికారి దగ్గరకు వస్తే ఇక్కడ ఇన్చార్జిలే పనిచేస్తారు. ఒకరోజు ఇక్కడ రెండు రోజులు అక్కడ అన్న చందాగా ఇన్చార్జిల పనితీరు ఇలా ఉంది ప్రజలు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న అక్కడ వెలగని వీధి దీపాలను పేరుకు పోతున్న చెత్తను పట్టించుకునే వారే లేరు. ఎందుకింత నిర్లక్ష్యం అని ఏకంగా కలెక్టర్ సారు మా ఊరికి ఒకసారి రారు అని జిల్లా సర్వోన్నతాధికారిని వేడు కుండే పరిస్థితి ఆ ప్రాంత ప్రజలకు ఏర్పడింది. సాయంత్రం ఆరు అయిందంటే చాలు అంబేద్కర్ సర్కిల్ వద్దంతా చీకటి చిట్వేలి గ్రామపంచాయతీ పుణ్యమా అని త్రాగునీరు అందుతున్నాయి. ఆ నీరును చిట్వేలి పంచాయతీ వారు ఆఫ్ చేస్తే ఆ ప్రాంతానికి త్రాగునీరు కూడా అందవు మూడు సంవత్సరాల నుండి చెత్త ను తొలగించక పోవడానికి కారణాలు పచ్చి అబద్ధాలు మాట్లాడే ఆ అధికారి మాటలు వినాలంటే ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. నేటి దినపత్రిక సూర్యా లో వచ్చిన కథనాలకు డివిజన్ సాయి అధికారి వచ్చి గత నెల పరిశీలించి కూడా చిత్తశుద్ధితో ఆ గ్రామపంచా యతీ అధికారి చేయవలసిన పని ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నాడని విమర్శలు గుప్పుమంటు న్నాయి. ప్రతి పనికి చేతిలో పెట్టు గిఫ్ట్ పట్టు అన్న రీతి ఆ అధికారి దగ్గర మెండుగా ఉందని ఆ ప్రాంత ప్రజలే నిర్భయంగా బయట మాట్లాడుకునే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గ్రామపంచాయతీలపై ప్రత్యేక చొరవ చూపుతూ గ్రామాల వైపు అభివృద్ధిని చూడాలని నిధులు విడుదల చేస్తుంటే ఆ గ్రామానికి మాత్రం కనీసం చెత్త తొలగించేందుకు కూడా చేతకాని అధికారిని ఇక్కడ ఎందుకు వేశారని తలలు పట్టుకుంటు న్నారు ప్రజలు జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇక్కడ సమస్యలకు పరిష్కారం చూపాలని ఆ పరిష్కారం జరగాలన్న మా కలెక్టర్ సారు ఇక్కడికి రావాలని అంబేద్కర్ సర్కిల్ వద్ద నివాసముంటున్న ప్రజలు వేడుకుంటున్నారు.

# ఆప్‌కి ఆవాజ్ ప్రత్యేక సంచిక విడుదల



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశంలో లౌకిక ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని విశాల భారతదేశం ఏర్పాటు అయితే నేడు పాలించే పాలకులు చేసే తప్పుడు విధానాల వల్ల దేశంలో భాగమైన మైనారిటీ సమాజాన్ని మానసికంగా దెబ్బకొడితే దేశం ప్రశాంతంగా ఎలా ఉంటుందని ప్రజా సంఘాల నాయకులు కె. జీవానందం, మావులూరి విశ్వనాథ్ మండెం సుధీర్ కుమార్ ఓర్సు వీరభాస్కర్ లు వారి చేతుల మీదుగా ఆప్ కీ ఆవాజ్ ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచిక విడుదల చేశారు. బుధవారం సాయంత్రం ఎన్జీవో హెూంలో ఆప్‌కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ ముద్రించిన ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏ.పీ వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కే జీవానందం మాట్లాడుతూ, చిన్న గాయమైతేనే దేహం తల్లడిల్లి పోతుంది. అలాంటిది దేశంలో భాగమైన మైనారిటీ సమాజాన్ని మానసికంగా దెబ్బకొడితే దేశం ప్రశాంతంగా ఎలా ఉంటుందని ఆయన రాజకీయ పార్టీలను ప్రశ్నిం చారు.సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ కొన్ని రాజకీయ పార్టీలు ముస్లిం మైనారిటీల మనోభావాలను దెబ్బతీస్తూ వారి నమ్మకాలను కాలరాస్తూ పబ్బం గట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాయని అయితే ఆప్ కి ఆవాజ్ రాజకీయ చైతన్యంగా మారి వారి భరతం పడుతుందని అన్నారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లాప్రధానకార్యదర్శిమండెంసుధీర్‌మాట్లాడుతూఆప్ కి ఆవాజ్ మౌనజాతుల మనోభావాలను దెబ్బతీయాలను కునే రాజకీయ నాయకులకు గుణపాఠం నేర్పాలంటేఆప్‌కీఆవాజ్‌లాంటి లౌకిక భావం ఉన్న సంఘాలు బలమైన రాజకీ య శక్తిగా ఎదిగి రాజ్యా ధికారం దక్కించుకోవాలని అందుకు కలిసి వచ్చే ప్రజాసం ఘాలను కులసంఘాలను బీ.సీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను కలుపుకొని ముందుకు సాగాలని అందుకు తమవంత మద్దతు ఉంటుందని వారన్నారు.

# కువైట్‌లో ఘనంగా జనసేనాధిపతి జన్మదిన వేడుకలు

■ అంగరంగ వైభవంగా నిర్వహించిన జనసైనికులు ■ యర్రం శెట్టి హరిబాబు ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు ■ భారీగా హాజరైన జనసైనికులు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కువైట్ దేశంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.జనసేనపార్టీ కువైట్ అధ్యక్షులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ ఆధ్వర్యంలో కువైట్ దేశంలో అంబరాన్ని అంటిన సంబరాలతో ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశాజ్యోతి జనసేనాని పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. దశాబ్దకాలం నుంచి కువైట్ దేశంలో జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ కువైట్ అధ్యక్షులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ ఒక పెద్ద పండుగ లాగా జరుపుతూ వస్తున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా ముందస్తు జన్మదిన వేడుకలలో భాగంగా మరియు మెగాస్టార్ పద్మవిభూషణ్ చిరంజీవి జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి కువైట్ చరిత్రలో అత్యధిక మంది జనసైనికులను, మెగా అభిమానులను కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా ఒకతాటిపైకి తీసుకుని వచ్చి ఆగష్టు 22వ తేదీన జాబ్రియా సెంట్రల్ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేయించడం జరిగింది. ఈ మెగా రక్తదాన శిబిరంలో సుమారు 350 మంది పాల్గొనగా 239మంది రక్తదానం చేసి కువైట్ చరిత్రలో జనసేనపార్టీ కువైట్ కార్యవర్గం రికార్డు సృష్టించింది. జనసేనాని జన్మదిన వేడుకలలో అందరినీ భాగస్వాములను చేసుకుంటూ పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా కులాలను కలుపుకుంటూ మతాల ప్రస్తావన లేకుండా జనసైనికులను ప్రతి ఒక్కరి అభిప్రా యాలను పరిగణనలోకి తీసుకుని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి తను చేసుకుంటూ జనసేనపార్టీ కువైట్ సీనియర్ నాయకులు యర్రంశెట్టి హరిబాబు రాయల్ కువైట్ దేశంలో జనసేన బలం పెంచి తద్వారా ఎన్నారై కుటుంబ, బంధుమిత్రుల ఓట్ల ద్వారా తెలుగు రాష్ట్రాల్లో జనసేనని బలమైన శక్తిగా నిలపాలన్నదే తన ఆశయంగా వ్యూహరచన చేసి ఆవిధంగా పావులు కదుపుతూ కుల మతాలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు వెళుతున్నారు. కువైట్ లోని ద్వైహీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఆగష్టు రెండవ తేదీన జరిగిన జనసేనాని జన్మదిన వేడుకలలో హరిబాబు రాయల్ మాట్లాడుతూ 2024 కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పవన్ కళ్యాణ్ తీసుకున్నటువంటి శాఖల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకి చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే నా ధ్యేయమని, ఆయన మాటే తనకు శాసనమని, ఎల్లప్పుడూ జనసేనాని ఆలోచనలకు అనుగుణంగా పనిచేయడమే తన కర్తవ్యం అని తాను గుర్తింపు కోసం ప్రాకులాడే వ్యక్తిని కాదని పవన్ కళ్యాణ్ సూచించిన సేవే లక్ష్యం ప్రేమే మార్గం అనే సూత్రాన్ని బలంగా నమ్ముతూ సేవా కార్యక్రమాలు చేసుకుండా ఎవరికి ఏ సాయం కావాలన్నా ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తన నాయకుడు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిగా చూడడమే తన అంతిమ లక్ష్యం అని వెల్లడించారు. మెగా రక్తదాన శిబిరం మరియు జనసేనాని జన్మదిన వేడుకలు సందర్భంగా వెన్నంటి ఉండి సహకరించిన కార్యక్రమంలో జనసేన పార్టీ కువైట్ కార్యవర్గ సభ్యులు మరియు కువైట్ వ్యాప్తంగా ఉన్న ఎన్డీఏ కూటమి నాయకులు, ఎన్నారై గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ కోడూరి వెంకట్ మరియు ఎన్నారై టిడిపి కువైట్ నాయకులు, కార్యకర్తలు, జనసేన వీర మహిళలు, టిడిపి మహిళ నాయకులు, గల్ఫ్ జనసేన కమ్యూనిటీ టీం, నాయీ బ్రాహ్మణ జనసేన సపోర్టర్స్ నాయకులు , ఎన్నారై ఎమ్మార్పీఎస్ నాయకులు, బిసి నాయకులు, మైనారిటీ నాయకులు, పలు సేవా సంఘాల ప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జనసేనపార్టీ కువైట్ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమం చేపట్టినా శక్తి వంచన లేకుండా కృషి చేసి విజయవంతం చేసే తన కార్యవర్గ సభ్యులు గ్రంథి ప్రసాద్, తోట చెంగల్రాయులు, గంటా రమేష్, బల్లేపల్లి శ్రీనివాస్, దాసరి పృథ్వీ రాజ్, సిరిశెట్టి మల్లికార్జున,యర్రంశెట్టి నీలకంఠ రాయల్, ఐకాన్ బేకరీ సాయి రాయల్ ,పూల శ్రీను,మోదుగుల ప్రసాద్,అక్కిశెట్టి రెడ్డయ్య,కోలా సురేష్ రాయల్,రోళ్ల నరసింహ, చాపల రమణ ముదిరాజ్,చెన్నూరు సుబ్రమణ్యం, అద్దేపల్లి పృథ్వి




రాజు,సుబ్బి గారి నాగేంద్ర, ఉప్పుటూరు పవన్,పొల్నాటి శ్రీనివాస రావు,గంటా కృష్ణ,చింతం మురళి, సాయం పవన్,గుంటిపల్లి గురేష్, పార్లపల్లి వెంకీ, శెట్టిపల్లి ప్రసాద్, ధరణి ప్రదీప్,సిద్ధంశెట్టి సాయి,నల్లంసెట్టి నగేష్ రాయల్,అంకెపల్లి శ్రీను రాయల్,బుజ్జిబాబు,చవకుల శేఖర్ ,శివ నాయుడు వర్రే,తిరుమలశెట్టి వెంకట సుబ్బయ్య అందరికీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని నా కార్యవర్గ సభ్యులే నా బలం అని వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



